ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-10-2025, శుక్రవారం

## తెలంగాణ కి భారీ వర్షసూచన



**హైదరాబాద్, అక్టోబర్10:** తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. నిన్న మొన్నటి వరకు కురిసిన కుండపోత వానలతో నానా బీభత్సం సృష్టించిన వరుణుడు, మరోసారి విరుచుకుపడేందుకు సిద్ధమయ్యాడు. రేపు (అక్టోబర్11) బంగాళాఖాతంలో అల్పపీడనంఏర్పడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో వచ్చేవారం అంతా కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దక్షిణ ఒడిశా నుండి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కొమరిన్ ప్రాంతం వరకు సగటు సముద్రమట్టం నుండి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. తెలంగాణలో నేడు, రేపటి వర్ష సూచన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా కొనసాగుతున్న ద్రోణికి ఉపరితల ఆవర్తనం తోడైంది. దీని ప్రభావంతో నేడు తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు కూడా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారీ వర్షపాతం నమోదు గడచిన 24 గంటల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో అత్యధికంగా 9.15 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత మల్కలపల్లిలో 7.55 సెం.మీ. నల్లగొండ జిల్లా తిప్పర్తిలో 6.78 సెం.మీ. వర్షపాతం నమోదైంది. కట్టంగూరులో 5.07 సెం.మీ. నార్కెట్‌పల్లిలో 4.76 సెం.మీ. మేర వర్షాలు కురిశాయి. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేటలో 4.71 సెం.మీ. భూత్పూర్‌లో 4.59 >>2





## రచయిత కు సాహిత్యం లో నోబెల్ బహుమతి

**హంగేరీ, అక్టోబర్10:** ఈ ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ పురస్కారాల ప్రకటన కొనసాగుతోంది. సోమవారం రోజున వైద్య విభాగంతో మొదలైన నోబెల్ విజేతల ప్రకటనలో, తాజాగా సాహిత్యంలో నోబెల్ పురస్కారం విజేతను ప్రకటించారు. ఈ ఏడాదికి గానూ హంగేరీకి చెందిన రచయిత లాజ్లో క్రాస్నహోర్కైకి ఈ పురస్కారం దక్కినట్లు నోబెల్ కమిటీ ప్రకటించింది. ప్రపంచ వినాశన భయాల నేపథ్యంలోనూ కళకు ఉన్న శక్తిని ధృవీకరించే ఆయన ఆకర్షణీయమైన, దార్శనిక రచనల కోసం లాజ్లో క్రాస్నహోర్కైను ఎంపిక చేసినట్లు స్వీడిష్ అకాడమీ వెల్లడించింది. ఆయన రచనలు ఆధునిక ప్రపంచంలోని గందరగోళాన్ని, భయాన్ని లోతుగా విశ్లేషిస్తూనే. మానవ అనుభవాన్ని, కళకు ఉన్న శక్తిని అద్భుతంగా ఆవిష్కరిస్తాయని తెలిపింది. శాస్త్ర రంగాలలో విజేతలు నోబెల్ బహుమతుల ప్రకటన సోమవారం వైద్య విభాగంతో ప్రారంభమైంది. వైద్య విభాగం: మేరీ ఇ బ్రునోకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీలు ఈ పురస్కారాన్ని గెలుచుకున్నారు. రోగనిరోధక వ్యవస్థని ఎలా కంట్రోల్‌లో ఉంచుతారనే దానిపై వీరు చేసిన పరిశోధనలకు గానూ ఈ గౌరవం దక్కింది. భౌతిక శాస్త్రం (ఫిజిక్స్): జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్ డెవోరెట్, జాన్ ఎం మార్టినిస్‌లు క్వాంటం మెకానిక్స్‌పై చేసిన విశేష కృషికి నోబెల్ బహుమతిని పొందారు. రసాయన శాస్త్రం (కెమిస్ట్రీ): సుసుము కిటాగవా, రిచర్డ్ రాబ్సన్, ఒమర్ యాఘీలకు ఈ పురస్కారం వరించింది. మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అభివృద్ధి కోసం ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలకు నోబెల్‌కు ఎంపికయ్యారు. నోబెల్ పురస్కార చరిత్ర ఈ అత్యున్నత పురస్కారం స్వీడన్‌కు చెందిన సైంటిస్ట్, ఇంజినీర్, బిజినెస్‌మెన్ అయిన ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 10వ తేదీన విజేతలకు అందజేస్తారు. ఆ రోజు జరిగే వేడుకల్లో >>2

## త్వరలో ఏపీలో 11,000 పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్?



**విజయవాడ, అక్టోబర్10:** ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు శుభవార్త అందనుంది. రాష్ట్ర పోలీస్ శాఖలో వేలాది ఖాళీల భర్తీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇటీవల డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ప్రభుత్వానికి లేఖ రాసి పోలీస్ విభాగంలో ఉన్న ఖాళీల వివరాలను సమర్పించారు. ఆ లేఖ ప్రకారం 2024ఆగస్టు31 నాటికి మొత్తం11,639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వీటిలో సివిల్ ఎస్సై 315, సివిల్ కానిస్టేబుల్ 3,580, రిజర్వ్ ఎస్సై 96, కానిస్టేబుల్ పోస్టులు 2,520ఉన్నాయి. అదనంగా కమ్యూనికేషన్, ట్రాఫిక్, టెక్నికల్ యూనిట్లలో కూడా కొంతమంది పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో పోలీసులు పెద్దఎత్తున పదవీవిరమణ చేయడంతో ఖాళీలు పెరిగిపోయాయి. రోజురోజుకూ పెరుగుతున్న చట్టంసువ్యవస్థా సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, >>2

## ఎలక్షన్ నోటిఫికేషన్ నిలిపివేత




**హైదరాబాద్, అక్టోబర్10:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు పెద్ద షాక్ తగిలింది. రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ఆర్డర్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఈసీ ప్రకటించింది. బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవల జి.ఓ.నంబర్ 9ను జారీ చేసింది. ఈ జి.ఓ ఆధారంగా ఎన్నికల షెడ్యూల్ రూపొందించి, ఇవాళ తొలి విడత స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించగా, కోర్టు జోక్యం చేసుకోవడంతో మొత్తం ప్రక్రియ నిలిచిపోయింది. హైకోర్టు తన ఆదేశాల్లో బీసీ రిజర్వేషన్ల లెక్కలు, శాతం, మరియు రాజ్యాంగ పరిమితులపై సరైన పరిశీలన జరగలేదని స్పష్టం చేసింది. అందువల్ల జి.ఓ. 9 చెల్లుబాటు కాకపోవచ్చని ప్రాథమికంగా అభిప్రాయపడింది. కోర్టు ఈ విషయంపై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశించింది. దాంతో ఎస్ఈసీ వెంటనే స్పందించి, "హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తూ నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా రద్దు చేస్తున్నాం" అంటూ ఒక ప్రకటన విడుదల చేసింది. దీంతో గ్రామ పంచాయతీ, మండల, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల కోడ్ కూడా స్వయంచాలకంగా రద్దయింది. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. 9ను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల అజెండాను నిర్మించింది. కానీ కోర్టు ఆదేశాలతో ఇప్పుడు ప్రభుత్వం రక్షణాత్మక స్థితిలోకి వెళ్లినట్లు కనిపిస్తోంది. బీసీ రిజర్వేషన్లను పెంచే తమ నిర్ణయం ప్రజల మేలు కోసం తీసుకున్నదని ప్రభుత్వం చెబుతుండగా, ప్రతిపక్షాలు మాత్రం దీన్ని రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన ప్రయత్నమని విమర్శిస్తున్నాయి. హైకోర్టు తదుపరి విచారణలో ఏ విధమైన తీర్పు వస్తుందన్నదే ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన ఆసక్తికర అంశంగా మారింది.

## స్పీకర్ అయ్యన్నకు అరుదైన గౌరవం



**విజయవాడ, అక్టోబర్10:** బార్బడోస్ పార్లమెంటు స్పీకర్‌స్థానంలో ఆశీనులైన అయ్యన్న విజయవాడ :ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు బార్బడోస్లో పర్యటించారు. గురువారం ఆయన బార్బడోస్ పార్లమెంట్ను సందర్శించారు. ఈసందర్భంగా, ప్రత్యేక ఆహ్వానం మేరకు బార్బడోస్ పార్లమెంట్ దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ అసెంబ్లీ స్పీకర్ స్థానంలో అయ్యన్నపాత్రుడు ఆసీనులయ్యారు. ఈ స్పీకర్ కుర్చీకి భారతదేశంతో ఒక ప్రత్యేక అనుబంధం ఉంది. 1966లో బార్బడోస్ స్వాతంత్రం పొందినప్పుడు, అప్పటిభారత ప్రభుత్వంబహుమతిగా, అందంగా చెక్కిన ఈ స్పీకర్ కుర్చీని బార్బడోస్కు అందించింది. ఇకభారత ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పటిష్టమైనదని, ప్రజలే ఇక్కడ సార్వభౌములని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడుఅన్నారు. బార్బడోస్లోని బ్రిడ్జ్‌ట‌న్లో జరుగుతున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో భాగంగా గురువారం జరిగిన "పార్లమెంటరీ స్క్రుటినీ ఫర్ ఇంప్రూవ్డ్ డెమోక్రసీ"అనే అంశంపై ఆయన కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, 75 సంవత్సరాలుగా భారతదేశం ఒక గణతంత్ర రాజ్యంగా విజయవంతంగా కొనసాగడంలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. >>2

## బారిగా పెరుగిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ, అక్టోబర్10:** బంగారంధరలు భారతదేశంలో పెరుగుదల దిశగా పరిగెడుతున్నాయి. గతవారం రోజులుగా 24, 22,18 క్యారెట్ బంగారం ధరలు ఆకాశాన్నంటాయి. అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతలు, గ్లోబల్ వాణిజ్య అస్థిరతలు, అలాగే అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ భయాలు పెట్టుబడిదారులను 10/10/2025) సురక్షిత ఆశ్రయం అయిన బంగారంలోకి దారితీశాయి. నేటి ఫోకస్-అక్టోబర్ 10:అమెరికా ఆర్థికడేటా విడుదలకు ముందు పెట్టుబడిదారుల దృష్టిమొత్తం బంగారం ధరల పైనే ఉంది. భారతదేశంలో బంగారం ధరలు:భారతదేశంలో 24 క్యారెట్ బంగారం ధర రూ.220 పెరిగి 10 గ్రాములకు1,24,150 చేరింది. 22 క్యారెట్ బంగారం రూ.200 పెరిగి 10గ్రాములకు1,13, 800కి చేరింది. 18 క్యారెట్ బంగారం >>2

## ట్రంప్ జనరిక్ మందులపై సుంకాలను తాత్కాలికంగా నిలిపివేసారు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** భారత ఫార్మా పరిశ్రమకు ఊరట లభించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ప్రభుత్వం విదేశీఔషధ తయారీపైఆధారాన్ని తగ్గించడానికి రూపొందించిన వ్యూహంలో భాగంగా జనరిక్ మందులపై సుంకాలు విధించే యోచనను తాత్కాలికంగా నిలిపివేసింది. వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక ప్రకారం, జాతీయ భద్రత, ఔషధ సరఫరా గొలుసు, మరియు ఔషధ ధరల పెరుగుదలపై నెలల తరబడి చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం భారతీయ ఔషధ కంపెనీలకు పెద్ద ఊరటగా మారింది, ఎందుకంటే అమెరికాలో వినియోగించే జనరిక్ మందుల్లో దాదాపు 50 భారత్ నుంచే వస్తున్నాయి. వైట్ హౌస్ ప్రతినిధి కుష్ దేశాయ్ తెలిపారు, ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం జనరిక్ మందులపై సెక్షన్ 232 కింద ఎటువంటి సుంకాల అమలుపై చర్చ జరపడం లేదు. అమెరికా వాణిజ్య విభాగం ఈ దర్యాప్తును కొనసాగించినప్పటికీ, జనరిక్ ఉత్పత్తులపైసుంకాల ఆలోచనను వదిలేసిందని తెలిపారు. ఇది పరిపాలనలో వ్యూహాత్మక మార్పును సూచిస్తోంది, ఎందుకంటే మొదట్లో ఈ దర్యాప్తు జనరిక్ మరియు నాన్‌జనరిక్ మందుల రెండింటినీ కవర్ చేసింది. భారతదేశం ప్రపంచానికి ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్"గా ప్రసిద్ధిచెందింది. అమెరికాలోఉపయోగించే జనరిక్ మందుల్లో దాదాపు 47 భారతీయ కంపెనీల నుంచే వస్తున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. సిప్లా, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ వంటి భారతీయ సంస్థలు రక్తపోటు, కొలెస్ట్రాల్, మధుమేహం, మానసిక ఒత్తిడి మరియు జీర్ణవ్యవస్థ సంబంధిత వ్యాధుల మందులను అందిస్తున్నాయి. మెట్ఫార్మిన్, అటోర్వాస్టాటిన్, లోసార్టన్, అమోక్సిసిలిన్, సిప్రోఫ్లోక్సాసిన్ వంటి మందులు అమెరికాకు ప్రధానంగా >>2

## కలకలం రేపుతున్న చంద్రబాబు ఫేక్ వీడియో కాల్స్



**విజయవాడ, అక్టోబర్10:** ఏఐ టెక్నాలజీ వలన ఏది నిజమో, ఏది కృత్రిమమో గుర్తు పట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిలో కొంతమంది మోసగాళ్లు కొత్త పద్ధతిలో మోసాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి దేవినేని ఉమా పేర్లను ఉపయోగించి టీడీపీ నేతలను మోసం చేసిన ఘటన కలకలం రేపింది. ఏఐ సాయంతో చంద్రబాబు, ఉమాలా వీడియో కాల్స్ రూపొందించి, టీడీపీ నాయకులను మభ్యపెట్టారు. గత నెల 30న ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని కొంతమంది టీడీపీ నాయకులను లక్ష్యంగా చేసుకొని ఒక తెలియని వ్యక్తి కాల్ చేశాడు. దేవినేని ఉమా పీఏనని చెప్పి, సార్ వీడియో కాల్ చేస్తారు"అని చెప్పాడు. కొంతసేపటికి ఉమాలాగా కనిపించే వ్యక్తి వీడియో కాల్ చేసి, తెలంగాణలో టీడీపీ కార్యకర్తల పిల్లల చదువు కోసంసాయం చేయాలని చెప్పి, మూడు ఫోన్ నంబర్లు ఇచ్చాడు. ఆ నంబర్లకు ఫోన్‌పే ద్వారా డబ్బు పంపాలని చెప్పడంతో నాయకులు నమ్మి రూ.35 వేల రూపాయలు పంపారు. తర్వాత ఈ నెల 7న అదే వ్యక్తి మళ్లీ వీడియో కాల్ చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి బీఫామ్ ఇస్తానని చెప్పాడు. చంద్రబాబు గారు మీతో మాట్లాడుతారు" అంటూ మరో వీడియో కాల్‌లో చంద్రబాబు లాగా ఉన్న వ్యక్తిని చూపించాడు. అతను కూడా పోటీ చేయాలనుకునే వారి పేర్లు సేకరించాలని సూచించాడు. ఇక, విజయవాడకు రావాలని, ఒక హోటల్‌లో బస చేయాలని తెలిపాడు. హోటల్ నిర్వాహకులకు కూడా "నాయకులు వస్తున్నారు, ఖర్చు నేను చెల్లిస్తాను"అని చెప్పడంతో వారికి కూడా అనుమానం రాలేదు. సత్తుపల్లిలోని 18 మంది టీడీపీ నాయకులు విజయవాడ చేరి ఆ హోటల్‌లో దిగారు. తర్వాత వీడియో కాల్‌లో ఆ వ్యక్తి "సీఎంను కలవాలంటే ఒక్కొక్కరు రూ.10 వేలుగా ఇవ్వాలి" అని చెప్పడంతో నాయకులకు అనుమానం వచ్చింది. ఆ సమయంలో హోటల్ >>2




## కర్ణాటకలో మహిళలకు ప్రత్యేక మెన్స్రువల్ లీవ్ పాలసీ

కర్ణాటక రాష్ట్రం మహిళా ఉద్యోగుల కోసం పెద్ద పద్ధతిలో కొత్త పాలసీని ఆమోదించింది. 2025 అక్టోబర్ 9న కేబినెట్ మెన్స్రువల్ లీవ్ పాలసీ, 2025 ని ఆమోదించింది. ఈ పాలసీ ప్రకారం మహిళా ఉద్యోగులు ప్రతి నెల ఒక రోజు జీతం పొందే సెలవు తీసుకోవచ్చు. ఇది కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకే కాదు. రాష్ట్రంలోని ప్రైవేట్ కంపెనీలు, ఐటి ఫిర్మ్స్, లీవిద్భి, గార్మెంట్ యూనిట్స్ కూడాఈపాలసీ కిందవస్తాయి. మొదట సంవత్సరానికి ఆరు రోజుల సెలవు ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చినప్పటికీ, తర్వాత లేబర్ డిపార్ట్‌మెంట్ దీన్ని ప్రతి నెల ఒక్క రోజుకి మార్చింది. 18 మంది సభ్యులతో కమిటీ కర్ణాటక ప్రభుత్వం ముందుగా 18 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మహిళల హక్కులను కాపాడడం, మెన్స్రువల్ సమయంలో ఉపయోగించే ఉత్పత్తులను ఉచితంగా అందించడం వంటి అంశాలపై ఒక బిల్‌ను సిద్ధం చేసింది. ఇక ప్రైవేట్ సెక్టార్ లో కూడా కొన్ని కంపెనీలు ఇప్పటికే ఈ విధానాన్ని అమలుచేస్తున్నాయి. ఉదాహరణకుస్విగ్గీ", మహిళా డెలివరీ వర్కర్లకు ప్రతి నెల రెండు రోజుల సెలవు", మరియు జొమాటో, ఏడాదికి 10 రోజుల జీతపొందే సెలవును ఇస్తుంది. >>2

## హెచ్1బీ సంస్కరణలకు వేగంగా అడుగులు




**న్యూఢిల్లీ, అక్టోబర్10:** అమెరికాలో ఉద్యోగం చేయాలని ఆశించే లక్షలాది మంది భారతీయ విద్యార్థులు, యువ నిపుణులకు ఇది ఆందోళన కలిగించే వార్త. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం హెచ్1బీ వీసా కార్యక్రమంపై సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే వీసా రుసుము పెంపు ప్రతిపాదనలతో ఆందోళన నెలకొనగా, తాజాగా వీసాల జారీ, వినియోగం, అర్హత ప్రమాణాలపై మరిన్ని కఠిన నిబంధనలను విధించేందుకు సిద్ధమవుతోంది. ఈ మార్పులు అమల్లోకి వస్తే, భారతీయ నిపుణుల అమెరికా కల మరింత సంక్లిష్టంగా మారనుంది. కొత్త ప్రతిపాదనలు, ఉద్దేశం అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) హెచ్1బీ నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా వర్గీకరణ కార్యక్రమ సంస్కరణ్ణ పేరిట ఫెడరల్ రిజిస్టర్‌లో కొత్త ప్రతిపాదనలను నమోదు చేసింది. ఈ సంస్కరణల ముఖ్య ఉద్దేశం అమెరికా కార్మికుల వేతనాలు, పని పరిస్థితులను మెరుగ్గా పరిరక్షించడం, హెచ్1బీ కార్యక్రమ సమగ్రతను పెంచడం"అని ప్రభుత్వం పేర్కొంది. ఈ సంస్కరణల్లో భాగంగా వీసా నిబంధనలను ఉల్లంఘించిన కంపెనీలపై మరింత నిఘా పెట్టడం, థర్డ్ పార్టీ ప్లేస్‌మెంట్‌లను కఠినంగా పర్యవేక్షించడం వంటి అంశాలు ఉన్నాయి. మినహాయింపులపై పునఃసమీక్ష, ప్రభావంప్రస్తుతం విశ్వవిద్యాలయాలు, లాభాపేక్ష లేని పరిశోధన సంస్థలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలకు వార్షిక వీసా పరిమితి (క్యాప్) నుంచి మినహాయింపులు ఉన్నాయి. తాజా ప్రతిపాదనల్లో భాగంగా ఈ మినహాయింపులను కూడా ప్రభుత్వం పునఃసమీక్షించే అవకాశం ఉందని న్యూస్‌వీక్ పత్రిక వెల్లడించింది. అదే జరిగితే ఈ సంస్థలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ కొత్త నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ ఏడాది డిసెంబర్ నాటికి అధికారికంగా వెలువడవచ్చని రెగ్యులేటరీ నోటీసులో సూచించారు. గతంలో అధికవేతనం పొందేవారికి ప్రాధాన్యత ఇచ్చే విధానాన్ని >>2

## బారిగా పెరుగిన బంగారం ధరలు

>> ధర కూడా రూ.160 పెరిగి గ్రాముకు 93,150 చేరింది.నేడు రాష్ట్రవ్యాప్తబంద్ కు పిలుపు వెండి ధరలు:వెండి ధర కూడా బలంగా పెరిగింది.ప్రస్తుతం కిలోకు1,61,000 వద్ద ఉంది,ఇది ..100 పెరిగిన తర్వాతి స్థాయి.పరిశ్రమల డిమాండ్,ఆకర్షణీయమైన ధరల కారణంగా వెండి రేట్లు కూడా భారీగా పెరిగాయి.బంగారం:డిసెంబర్ ఫ్యూచర్స్ లో బంగారం ధర గురువారం 0.18తగ్గి 1,20,280 వద్దముగిసింది.వెండి డిసెంబర్ కాంట్రాక్టు కూడా 2.47తగ్గి 1,46,150 వద్ద ముగిసింది.అంతర్జాతీయ బంగారం ధరలు:ప్రపంచ మార్కెట్లో బంగారం ధర ఔన్స్ కు3,980 చేరి, రికార్డు స్థాయి4,000 దిశగా కదులుతోంది. అమెరికా ఫెడ్ రేట్ కట్స్ సూచనలు,షట్‌డౌన్ భయాలు,మధ్యప్రాచ్య ఉద్రిక్తతల కారణంగా బంగారం ఎనిమిదవ వారానికి కూడా పెరుగుదల దిశలోనే సాగుతోంది.బంగారం, వెండి మార్కెట్ అవుట్‌లుక్:ఇజ్రాయెల్–గాజా శాంతి చర్చలు,అమెరికా ఫెడ్ నిర్ణయాలు, గ్లోబల్ ఆర్థిక డేటా తదితర అంశాలు పెట్టుబడిదారుల భావజాలాన్ని ప్రభావితం చేయవచ్చు.మోతీలాల్ ఓస్వాల్ అనలిస్ట్ మనవ్ మోడి వ్యాఖ్యానిస్తూ,బంగారం 4,000 మరియు వెండి50 తాకిన తర్వాత కొంత లాభాల బుకింగ్ కారణంగా తగ్గుదల కనిపించింది. కానీ బంగారం మార్కెట్ ఇంకా ముగియలేదు, కొంత సడలింపు తర్వాత మళ్లీ పెరుగుదల దిశలోకి వెళ్ళే అవకాశం ఉంది" అన్నారు.

## కర్ణాటకలో మహిళలకు ప్రత్యేక మెన్స్ట్రువల్ లీవ్ పాలసీ

>>మహిళలకు ప్రత్యేక మెన్స్రువల్ లీవ్ పాలసీ బీహార్ 1992 నుండి ప్రతి నెల రెండు రోజుల సెలవులు ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి విధానాలు అమలు చేస్తున్నారు.బీహార్ 1992 నుండి ప్రతి నెల రెండు రోజుల సెలవు అందిస్తుంది. 2023లో కేరళ రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో చదివే మహిళా విద్యార్థుల కోసం మెన్స్రువల్ లీవ్ విధానాలు ప్రవేశపెట్టింది. 2024 ఆగస్టులో ఒడిశా మహిళలకు ప్రతి నెల ఒక్క రోజు సెలవు ఇచ్చే విధానం ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా కూడా జపాన్, స్పెయిన్, ఇండోనేషియా,సౌత్ కొరియా,వియత్నాం,ఫిలిప్పీన్స్,తైవాన్ వంటి దేశాల్లో మహిళలకు మెన్స్రువల్ సెలవులు కల్పిస్తున్నారు.2024 జూలైలో,సుప్రీం కోర్ట్ ఈ అంశం పై గమనించింది. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మెన్స్రువల్ సెలవులను తీసుకునే విధానాలను పరిగణించాలి అని సూచించింది.ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్", ఇది మహిళల వర్క్ ఫోర్స్ లో భాగస్వామ్యాన్ని పెంచే అవకాశం ఉన్నా కొంతమంది కంపెనీలు మహిళలను నియమించడంలో వెనకడుగు వేస్తున్నారు అని చెప్పడం గుర్తుంచుకున్నారు.నినాంగ్ ఎరింగ్" మెన్స్రువేషన్ బెనిఫిట్‌బిల్2017లో,అరుణాచల్ప్రదేశ్ ఎంపీ "నినాంగ్ ఎరింగ్"మెన్స్రువేషన్ బెనిఫిట్ బిల్‌ను ప్రవేశపెట్టారు.ఇందులో మహిళలకు ప్రతి నెల రెండు రోజుల జీతం పొందే సెలవు ఇవ్వాలని ప్రతిపాదన ఉంది కానీ అది ఇంకా ఆమోదం పొందలేదు.కర్ణాటక పాలసీ వెనుక ముఖ్య ఉద్దేశ్యం మహిళల ఆరోగ్యం, వర్క్‌ప్లేస్ సౌకర్యం.మెన్స్రువల్ సమయంలో సెలవు తీసుకోవడం స్టిగ్మా లేకుండా,భయము లేకుండా సౌకర్యవంతంగా ఉండే వాతావరణాన్ని సృష్టించడానికి దీని ఉద్దేశం.భారతదేశంలో దేశవ్యాప్తంగా మెన్స్రువల్ లీవ్ చట్టం లేకపోయినా,బీహార్,ఒడిశా వంటి రాష్ట్రాలు, కొన్ని ప్రైవేట్ కంపెనీలు ఇప్పటికే ఇలాంటి విధానాలు ప్రవేశపెట్టాయి.

## మందులపై సుంకాలను తాత్కాలికంగా నిలిపివేసారు

>> ఎగుమతి అవుతున్నాయి.ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం అమెరికా ప్రజలకు తక్కువ ధరలో జనరిక్ మందులు అందుబాటులో ఉంచడమే కాకుండా, రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలపరుస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అయితే, ఈ నిర్ణయం ట్రంప్ పరిపాలనలో ఉన్న విభేదాలను కూడా చూపించింది.కొంతమంది అధికారులు సుంకాలను వ్యతిరేకిస్తూ,అవి మందుల ధరలను పెంచి,సరఫరా కొరతలకు దారి తీసే అవకాశం ఉందని హెచ్చరించారు.మరోవైపు,వాణిజ్య శాఖలోని కొందరు సుంకాలు విధించడం దేశీయ ఉత్పత్తిని దీర్ఘకాలంలో పెంచుతుందని అభిప్రాయపడ్డారు.సమయంలో ఎదురైన ఔషధ కొరతల తరువాత,అమెరికా ప్రభుత్వం దేశీయ ఔషధ తయారీని ప్రోత్సహించడానికి తక్కువ వడ్డీ రుణాలు,గ్రాంట్లు మరియు విదేశీ భాగస్వామ్యాలపై దృష్టి పెట్టింది.ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా నిర్ణయం భారత ఫార్మా రంగానికి తాత్కాలిక ఊరట ఇవ్వడమే కాకుండా,అమెరికాభారత్ సంబంధాల మధ్య సానుకూల సంకేతాన్ని పంపింది.

## కలకలం రేపుతున్న చంద్రబాబు ఫేక్ వీడియో కాల్స్

>>బిల్లు చెల్లించమని సిబ్బంది డిమాండ్ చేయడంతో వాదన జరిగింది. పోలీసులు విచారణలోకి దిగగా దేవినేని ఉమాను సంప్రదించారు.ఆయన స్పందిస్తూ"నేను ఎవరికీ వీడియో కాల్ చేయలేదు, ఏలూరు జిల్లా భరగవ్ అనే వ్యక్తి పేరుతో ఈ మోసాలు జరుగుతున్నాయి,పోలీసులకు ఫిర్యాదు చేశాను"అని తెలిపారు.అసలు విషయం తెలిసిన ఖమ్మం టీడీపీ నేతలు ఇబ్బందికి గురై,ఫిర్యాదు చేయకుండా వెనుదిరిగినట్లు సమాచారం.

## హెచ్1బీ సంస్కరణలకు వేగంగా అడుగులు

>>తీసుకురావాలని కూడా ట్రంప్ ప్రభుత్వం పరిశీలించింది.భారతీయ నిపుణుల్లో ఆందోళన హెచ్1బీ వీసా అనేది అమెరికాలో దీర్ఘకాలం పనిచేసి,శాశ్వత నివాసం (గ్రీన్ కార్డ్) పొందాలనుకునే భారతీయ నిపుణులకు అత్యంత కీలకమైన మార్గం.2023లో ఆమోదం పొందిన హెచ్1బీ వీసాలలో దాదాపు మూడొంతుల మంది భారతీయులే ఉన్నారు.ఈ నేపథ్యంలో తాజా ప్రతిపాదనలు భారతీయ టెకీలు, నిపుణుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి.

## స్పీకర్ అయ్యన్నకు అరుదైన గౌరవం

>>ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే పాలకులు" అనే స్ఫూర్తితో రూపొందించబడిన భారత రాజ్యాంగమే మన ప్రజాస్వామ్యానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. భారత ఎన్నికల వ్యవస్థ గొప్పతనాన్ని వివరిస్తూ,"దేశంలో జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.గత 18 సార్వత్రిక ఎన్నికలలో దేశ ప్రజలు 8 సార్లు ప్రభుత్వాలను శాంతియుతంగా మార్చారు. ఇది భారత ఓటరుకున్న శక్తికి, ప్రజాస్వామ్య వ్యవస్థపై వారికున్న నమ్మకానికి నిదర్శనం" అని స్పీకర్‌అన్నారు.భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులకు లోనవుతూ, వందకు పైగా సవరణలతో మరింత పరిణతి చెందిందని తెలిపారు. శాసన, కార్యనిర్వాహక,న్యాయ వ్యవస్థలు తమ పరిధిలో పనిచేస్తూ రాజ్యాంగ ఆధిక్యతను గౌరవిస్తాయని,ప్రజలే నిజమైన యజమానులని స్పష్టం చేశారు.తన ప్రసంగంలో దివంగత నేత నందమూరి తారక రామారావు చెప్పిన "ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనేమాటలను,మహాత్మా గాంధీ చెప్పిన ప్రజాస్వామ్య సూక్తులను స్పీకర్ ఉటంకించారు. ప్రజాప్రతినిధులు తమఆస్తులు,అప్పులను స్వచ్ఛందంగా ప్రకటించే పద్ధతిని తప్పని సరిచేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు, స్పీకర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ కి భారీ వర్షసూచన

>>సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది.వచ్చేవారం కుండపోత వానలు తెలంగాణ, ఏపీ మీదుగా కొనసాగుతున్న ద్రోణికి ఉపరితల ఆవర్తనం తోడైంది.బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ ఉపరితల ఆవర్తనం మరింత బలపడి రేపటికి (అక్టోబర్ 11) అల్పపీడనంగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం అంచనా వేసింది.దీని ప్రభావంతో వచ్చే వారం తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ కుండపోత వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి.

## త్వరలో ఏపీలో 11,000 పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్?

>>కొత్త రిక్రూట్మెంట్ అత్యవసరమని డీజీపీ తన లేఖలో స్పష్టం చేశారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల నియంత్రణ,సైబర్ క్రైమ్,మహిళా భద్రత, మరియు సమాజ శాంతిభద్రత పరిరక్షణలో ఫీల్డ్ స్థాయిలో సిబ్బంది కీలకమని ఆయన పేర్కొన్నారు.గత కొన్నిసంవత్సరాలుగా కొత్తనియామకాలు జరగకపోవడంతో పోలీస్ దళంలో పని ఒత్తిడి పెరిగిందని, ఈ నియామకాలు అమలు చేయడం ద్వారా శాంతిభద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని భావిస్తున్నారు.జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం ఉద్యోగార్థుల దృష్టి ఇప్పుడు ఈ రాబోయే పోలీస్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్‌పైనే కేంద్రీకృతమైంది. ప్రభుత్వం ఆమోదం లభించిన వెంటనే నోటిఫికేషన్ విడుదల అవుతుందని భావిస్తున్నారు. అర్హతలు,వయసు పరిమితి,పరీక్షా విధానం వంటి అంశాలు పూర్వ నియామకాల మాదిరిగానే ఉండే అవకాశముంది. రాష్ట్రవ్యాప్తంగా యువత పెద్దఎత్తున ఈ నియామకాలకు దరఖాస్తు చేసే అవకాశం ఉంది. రాబోయే నెలల్లో ఈ నోటిఫికేషన్ వెలువడితే వేలాది నిరుద్యోగ యువతకు కొత్త అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్ర భద్రతా వ్యవస్థ బలోపేతం అవడమే కాకుండా, ప్రజా సేవకు అంకితమైన కొత్త తరం పోలీస్ సిబ్బంది ఆవిర్భావానికి ఇది మార్గం సుగమం చేయనుంది.

## రక్షణ రంగంలో భవిష్యత్తు వ్యూహాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్10:** డాక్టర్ వివేక్‌లాల్,జనరల్ అటామిక్స్ గ్లోబల్ కార్పొరేషన్ సీఈవో సమ్మిట్(2025)లో, రక్షణ వ్యవస్థలో భద్రత, స్థిరత్వం,స్కేలబిలిటీ అనే మూడు కీలక స్తంభాలు అవసరమని తెలిపారు. భౌగోళిక రాజకీయాలు మారుతున్నప్పుడు పాత రక్షణ పద్ధతులు పని చేయడం లేదని ఆయన గుర్తు చేశారు.నవీకరణలు మరియు సహకారం కోసం కొత్త వ్యూహాలు అవసరమని ఆయన నొక్కి చెప్పారు.మారుతున్న భౌగోళిక మరియు సైబర్ పరిస్థితులు లాల్ చెప్పారు, టెర్రరిస్టు గ్రూపులు,సైబర్ స్పేస్, స్పేస్,ఎలక్ట్రోమాగ్నెటిక్ స్పెక్ట్రమ్ వంటి విభాగాలు ఇప్పుడు యుద్ధభూములుగా మారుతున్నాయని. పాత సహకారం పనికిరాకుండా,రక్షణలో స్థిరత్వం,భద్రత,స్కేలబిలిటీ కలిగిన కొత్త వ్యూహాలు అవసరం.అతని సూచన ప్రకారం,రక్షణ వ్యవస్థ స్వీయరక్షణ నెట్‌వర్క్‌లుగా మారాలి, ముప్పులను తక్షణ గుర్తించి ఆటోమేటిక్ రిపేర్ సిస్టమ్స్ ఉండాలి. చిప్ డిజైన్, కమ్యూనికేషన్,తయారీ ప్రక్రియలలో ప్రాథమిక స్థాయిలో సెక్యూరిటీ ఉండాలి.రక్షణలో స్థిరత్వం మరియు వనరుల నిర్వహణ డాక్టర్ లాల్ మాట్లాడుతూ,రక్షణ కేవలం ఆయుధాలు మాత్రమే కాదు, స్థిరత్వం కూడా ముఖ్యం అని చెప్పారు.దేశాలు మొత్తం సహకారం మరియు నమ్మకం తో పనిచేయాలి.అంతేకాక,ఆయన సూచించిన ముఖ్య అంశాలు:హైబ్రిడ్ ప్రొపల్షన్, ప్రత్యామ్నాయ ఇంధనంలో పురోగతి సరఫరా గొలుసుల స్థిరత్వం ప్రామాణికత మరియు లాజిస్టికల్ లోపాలను తగ్గించడం రేడియేషన్ తట్టుకునే ఉపగ్రహ డిజైన్ ద్వారా వనరుల స్థిరత్వం సాధించడంఈ సమ్మిట్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రపంచ రక్షణ వ్యూహాలపై కొత్త ఆలోచనలకు నాంది పలికాయి.

## ఘోరం డబ్బు కోసం స్నేహితుడిని నరికేశాడు!




**ఖమ్మం, అక్టోబర్10:**డబ్బు,బంగారం కోసం తన స్నేహితుడినే అత్యంత దారుణంగా హత్య చేసిన కేసును ఖమ్మం పోలీసులు ఛేదించారు.ఈ కిరాతక హత్యకు సంబంధించిన వివరాలను ఖమ్మం ఏసీపీ తిరుపతిరెడ్డి గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు.పరిచయం, హత్యకు కుట్ర కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు (40) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండేవాడు. ఖమ్మం గ్రంథాలయంలో ఇతనికి ఏపీకి చెందిన పరిమి అశోక్‌తో పరిచయం ఏర్పడింది. వెంకటేశ్వర్లు తరచూ అశోక్‌కు డబ్బులు ఇస్తుండేవాడు.ఎం.ఫార్మసీ చదివిన అశోక్, స్థానిక ఆసుపత్రిలో పనిచేసే ఆయా, బాలాపేటకు చెందిన పెంటి కృష్ణయ్యతో కలిసి వెంకటేశ్వర్లును హత్య చేసేందుకు పథకం వేశారు. వెంకటేశ్వర్లు వద్ద ఉన్న డబ్బు, బంగారం కాజేయాలనే దురుద్దేశంతోనే అశోక్ ఈనేరానికి ప్లాన్‌చేశాడు.హత్య,మృతదేహం మాయంపథకం ప్రకారం,గత నెల 15న వెంకటేశ్వర్లు ఖమ్మంలోని అశోక్ గదికి వచ్చి నిద్రపోయాడు. సెప్టెంబర్ 16వ తేదీ తెల్లవారుజామున,నిద్రలో ఉన్న వెంకటేశ్వర్లును అశోక్‌కత్తితో దాడిచేసి చంపేశాడు. అనంతరం,మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లలో చుట్టి, ద్విచక్ర వాహనంపై ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి ప్రాంతంలో ఉన్న ముళ్ల పొదల్లో పడేశాడు.ఈ నెల6వ తేదీన స్థానికులకు మనిషిపుర్రె,ఎముకలు కనిపించడం తో పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసు దర్యాప్తు,అరెస్టులువిచారణ చేపట్టిన పోలీసులు అవి గట్ల వెంకటేశ్వర్లువేనని నిర్ధారించి,లోతుగా దర్యాప్తు చేయగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది.నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తిరుపతిరెడ్డి తెలిపారు.డబ్బు,బంగారం కోసం ఈ ఘాతుకానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలంలో ఈ హత్య జరిగింది.

## మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు

**హైదరాబాద్, అక్టోబర్10:**రాష్ట్రంలో రైతులు పండించిన మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో 6,24,544 ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని,సగటున ఎకరాకు 18.50 క్వింటల్ దిగుబడి వచ్చి,మొత్తం 11.56 లక్షల టన్నుల దిగుబడి అవుతుందని అంచనా వేసినట్లు పేర్కొన్నారు.ఇందులో 8.66 లక్షల టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేయాల్సి ఉంటుం దని అంచనా వేశామన్నారు .ఇందుకు గాను ప్రభుత్వంపై 2,400 కోట్ల రూపాయల భారం పడుతుందని వెల్లడించారు. గత నెల 3 వ వారం నుండే మార్కెట్లోకి భారీగా మొక్కజొన్న పంట రావడం వలన ధరలు తగ్గిపోయాయని వివరించారు.ప్రస్తుత మార్కెట్ ధరలు మద్దతు ధర క్వింటాలుకు 2,400 రూపాయలు ఉండగా,దానికన్నా 441 రూపాయలు తక్కువగా ఉందని చెప్పారు.దీని వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వాపోయారు. రైతులు మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి,మద్దతు ధర పొందవలసిందిగా సూచించారు. తక్కువ ధరలకు ప్రైవేట్లో కాకుండా,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా



అమ్ముకోవాలని కోరారు.గతేడాది కేంద్రం మద్దతు ధరకు సేకరించనప్పటికి రాష్ట్ర ప్రభుత్వమే దాదాపు 535 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి జొన్న పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసిందన్నారు.అదేవిధంగా పెసర,మినుము,సోయాచిక్కుడు,కంది, వేరుశనగ లాంటి పంటలపై కేంద్రం 25 శాతం సీలింగ్ విధిం చిందని ఇది రైతులకు అడ్డంకిగా మారు తుందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

## ఘోరం.. పొట్టిగా ఉన్నాడని బావను హతమార్చిన బావమరిది



**విజయవాడ, అక్టోబర్10:**బాపట్ల జిల్లాలో చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.వేమూరు మండలానికి చెందిన ఓ యువకుడు,తన చెల్లి వివాహం తనకు నచ్చలేదని,బావ పొట్టిగా ఉన్నాడనే కారణంతో హత్యకు పాల్పడ్డాడు.తనకు ఇష్టం లేని వ్యక్తిని చెల్లి వివాహం చేసుకోవడంతో అతిడిపై కక్షగట్టాడు. పక్కా ప్రణాళికతో స్నేహితుల సహాయం తో కత్తులతో పొడిచి హత్య చేశాడు. ఈ దారుణ ఘటన బాపట్ల జిల్లా వేమూరు మండలంలో జరిగింది.ఈ హత్య స్థానికంగా కలకలం రేపుతోంది.ఏడవురు గ్రామానికి చెందిన కుర్రా నాగ గణేష్‌కు (25) కుటుంబంతో కలిసి గుంటూరుజిల్లా చేబ్రోలుమండలం సంగంజాగర్లమూడి లో నివాసం ఉంటున్నాడు.అయితే ఉగ్యోగ నిమిత్తం గుంటూరు పవర్ ఆఫీసు సమీపంలోని బుడంపాడులో మూడు నెలలుగా నివాసం ఉంటున్నాడు.ఈక్రమంలో దూరపు బంధువులైన తెనాలికిచెందిన కీర్తి అంజనీదేవి అనేయువతి ఇంటికి పెళ్లిచూపులకు వెళ్లాడుగణేష్. పెళ్లిచూపుల్లో ఒకరినొకరు ఇష్టపడ్డారు.అయితే అంజనీదేవిసోదరుడు,ఆమె కుటుంబ సభ్యులు ఈ సంబంధం వద్దని చెప్పారు.పూర్తి వివరాలు అయినప్పటికీ ఇరువురూ కొద్ది రోజులు ఫోన్లో మాట్లాడుకుని ప్రేమలో పడ్డారు.ఈ క్రమంలో సెప్టెంబర్ 25నఇంట్లో చెప్పకుండా పారిపోయారు.అనంతరం అమరావతి ఆలయంలో పెళ్లి చేసుకుని.బుడంపాడులో కాపురం పెట్టారు.తాము ప్రేమించి పెళ్లి చేసుకున్నామని.రక్షణ కల్పించాలని కోరుతూ కొత్తజంట నల్లపాడు పోలీసులనుఆశ్రయించారు.దీంతో ఇరువురి కుటుంబాలను స్టేషన్‌కు పిలిపించి.సీఐ వంశీధర్ కౌన్సెలింగ్ ఇచ్చారు.కాగా,పోలీస్ స్టేషన్‌లోనే తన బావను చంపేస్తానంటూ.వధువు అన్న దుర్గారావు హెచ్చరించారు. దుర్గారావు హెచ్చరికలను పట్టించుకోనప్పటికీ గణేష్ బయటకు ఎక్కువగా తిరగకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు.రిసెప్షన్ గ్రాండ్‌గా చేసుకోవాలని గణేష్ అనుకున్నాడుఈ క్రమంలో పెళ్లి గుడిలో చేసుకున్నాం కాబట్టి.. రిసెప్షన్ గ్రాండ్‌గా చేసుకోవాలని గణేష్ అనుకున్నాడు. అందుకోసం తన స్నేహితుడు తోకలిసి గుంటూరుకు వెళ్లిబంగారం తాకట్టుపెట్టి డబ్బు తీసుకున్నాడు.డబ్బు తీసుకుని ఇంటికి వస్తున్న గేణేష్‌ను.. మార్గమధ్యలో దుర్గారావు మరో ఇరువురుతో కలిసి అడ్డగించి గొడవపడ్డాడు. అనంతరం అందరూ గణేష్‌ను రాయితో కొట్టారు.తర్వాత కత్తులతో విచక్షణా రహితంగా పొడిచి పరారయ్యారు.వెంటనే స్నేహితుడు,గుంటూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు.అప్పటికే గణేష్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.పరారీలో ఉన్న దుర్గారావు,అతడి స్నేహితులను పోలీసులు అరెస్ట్ చేశారు.విచారణలో బావ.తన సోదరి కంటే పొట్టిగా ఉన్నాడనే చంపినట్లు దుర్గారావు నేరం అంగీకరించాడు.తన చెల్లికి మాయమాటలు చెప్పిపెళ్లి చేసుకున్నాడని.అందుకేచంపినట్లు చెప్పాడు.ఈఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అత్యాచార బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చూడాలి

**హైదరాబాద్, అక్టోబర్09:**విజయవాడ : ఎస్సి,ఎస్టీ అత్యాచార బాధితులకు సకాలంలో పరిహారం అందేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. అదే విధంగా ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పిచేందుకు ప్రతి నెలా 30వ తేదీన సివిల్ రైట్స్ డేను నిర్వహించాలని, మూడు నెలలకు ఒకసారి తప్పని సరిగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించి ఇందుకు సంబంధించి నమోదైన కేసులు, బాధితులకు అందిస్తున్న పరిహారం తదితర అంశాలను సమీక్షించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, మందుల పంపిణీ, ఆసుపత్రిల్లో పరిశుభ్రత, ఆసుపత్రిల్లో 66శ్రీ నిర్ధారణ సేవలు, ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన, ఎస్సి ఎస్టీ అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపు, పెన్షన్ల రీ అసెస్మెంట్, పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ తదితర అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఎస్సి ఎస్టి అత్యాచార బాధితులకు పరిహారం చెల్లించేందుకు 31.54 కోట్ల రూ.లు.విడుదల చేయగా 27.47కోట్ల రూ.లు చెల్లించారని మిగతా నిధులను కూడా సకాలంలో చెల్లించాలని కలక్టర్లను ఆదేశించారు. గ్రామ వార్డు సచివాలయాల త్రీటైర్ స్ట్రక్చర్ లో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్, డివిజన్ స్థాయిలో ఎంపిడిఓ, మున్సి పల్ కమిషనర్ కార్యాలయల్లో ప్రత్యేకంగా గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది కూర్చునేందుకు వీలుగా తగిన స్థలం ఏర్పాటు చేయాలని సిఎస్ కలక్టర్లను అదేశించారు. పియం ఆదర్శ గ్రామ యోజనకు సంబంధించి మొత్తం 1174 గ్రామాలు ఎంపిక కాగా ఇప్పటికే 1017 గ్రామాలకు గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయగా మిగతా 157 గ్రామాలకు కూడా త్వరగా సిద్ధం చేయాలని కలక్టర్లను ఆదేశించారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధమైన వాటిలో ఇప్పటికే 752 ఆమోదం పొందగా వాటిలో 572 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రకటించగా ఇంకా 602 ఆదర్శ గ్రామాలుగా ప్రకటించాల్సి ఉందన్నారు.గ్యాప్ ఫిల్లింగ్ ఫండ్ గా ఆయా ఆదర్శ గ్రామాలకు ఇప్పటి వరకు 60.50 కోట్ల రూ.లు విడుదల అయ్యాయని సకాలంలో యుసిలు పంపితే మరిన్ని నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించు కోవచ్చని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.





రాష్ట్రంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి 3500 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని అందుకు సంబంధించిన మిషినరీ, టార్పాలిన్లు, గోనె సంచులు, తగిన సిబ్బందికి సంబంధించిన సన్నాహక ఏర్పాట్లన్నీ ఇప్పటి నుండి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లను ఆదేశించారు. గత సీజన్లో 35.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా ఈసారి కేంద్ర ప్రభుత్వం మరో 15 లక్షల ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన గ్రామాల ప్రణాళికలపై సమీక్షలో సిఎస్ విజయానంద్ మెట్రిక్ టన్నులను అదనంగా కేటాయించిందని అంటే సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాల్సి ఉన్నందును ఇప్పటి నుండే తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలక్టర్లకు సూచించారుఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు,ప్రకాశం తదితర జిల్లాల్లో నవంబరు మొదటి వారం నుండి ప్రత్తిపంట కొనుగోలు చేయాల్సి ఉంటుందని అందుకు కూడా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయా జిల్లాల కలక్టర్లను సిఎస్ ఆదేశించారు.అదే విధంగా ఆక్వా సాగు చెరువుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి తూర్పు, పశ్చిమ గోదావరి, కోనసీమ,నెల్లూరు తదితర జిల్లాల్లో రిజిస్ట్రేషన్లు పెండింగ్ అధికంగా ఉందని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు వివిద ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత, మందులు లభ్యత తదితర అంశాలపై సిఎస్ విజయానంద్ కలక్టర్లతో సమీక్షిస్తూ ఎక్కడా అంటు వ్యాధులు ప్రభలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పాక్‌లో ఆందోళనలు.. రావల్పిండిలలో ఇంటర్నెట్ కట్

పాకిస్థాన్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తెహ్రీక్‌ఏలబ్బైక్ పాకిస్థాన్ (టీఎల్‌పీ)అనే మతతత్వ పార్టీ తలపెట్టిన భారీ ర్యాలీ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది.శుక్రవారం జరగనున్న లబ్బైక్ యా అక్సా మిలియన్ మార్చ్ కారణంగా రాజధాని ఇస్లామాబాద్,రావల్పిండి నగరాల్లో మొబైల్ మరియు ఇంటర్నెట్ సేవలను నిరవధికంగా నిలిపివేశారు.భద్రతా చర్యలు, 144 సెక్షన్ అమలు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా, రాజధానికి వెళ్లే అన్ని ప్రధాన మార్గాలను మూసివేసి దిగ్బంధించారు. నగరంలోని రెడ్ జోన్‌ను పూర్తిగా సీల్ చేసి, కేవలం అధికారిక పాసులు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తున్నారు. అంతర్గత వ్యవహారాల మంత్రి మోహ్సిన్ నఖ్వీ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు, పంజాబ్ ప్రావిన్స్ వ్యాప్తంగా 10 రోజుల పాటు 144 సెక్షన్‌ను అమలు చేశారు. దీని ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం విధించారు.లాహోర్‌లో ఘర్షణ,దాడులుఈ ర్యాలీకి ముందే లాహోర్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. టీఎల్‌పీ చీఫ్ సాద్ హుస్సేన్ రిజ్వీని అరెస్ట్ చేసేందుకు పోలీసులు బుధవారం రాత్రి వారి ప్రధాన కార్యాలయంపై దాడి చేశారు. దీంతో టీఎల్‌పీ కార్యకర్తలు రాళ్లు, ఇనుప రాడ్లతో పోలీసులపై ఎదురుదాడికి దిగారు. ఈ ఘర్షణల్లో ఐదుగురు పోలీసులు, పదుల సంఖ్యలో ఆందోళనకారులు గాయపడినట్లు పోలీసులు తెలిపారు.అయితే,తమకార్యకర్త ఒకరు మరణించగా,20 మందికి గాయాల య్యాయనిటీ ఎల్‌పీవర్గాలు ఆరోపించాయి.టీఎల్‌పీ ఆరోపణలు,హెచ్చరికలు ప్రభుత్వ చర్యలను టీఎల్‌పీ తీవ్రంగా ఖండించింది.

## హైకోర్టు తీర్పు దురదృష్టకరం : ఎంపిఆర్.కృష్ణయ్య



**హైదరాబాద్, అక్టోబర్10:**రిజర్వేషన్ల కేసులో నాలుగు వారాలు ఎన్నికలు వాయిదా వేస్తూ కోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్య సభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు.ఇది బీసీల నోటికాడ అన్నం ముద్దను లాక్కోవడమే అన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ వేసిన తర్వాత రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా నాలుగు వారాలు ఎన్నిక వాయిదా వేయడం పట్ల ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో 14 బీసీ సంఘాలు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశాయి.కోర్టు స్టే ఇచ్చిన తర్వాత బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆర్ కృష్ణయ్య హైకోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులను తీవ్రస్థాయిలో ఖండించారు.గురువారం జడ్పిటీసి,ఎంపిటీసీల స్థానాలపై వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా చేయిస్తాది అన్నారు.కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది. ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి. కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించింది. చాలా వాదాలను విన్నాక ఇలా స్టే ఇవ్వడం బాధాకరం.30 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు. పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తార్థు అని ప్రశ్నించారు.ఇది చాలా అన్యాయం అన్నారు. బీసీలను అవమానపరిచారని దీనికి భారీ మూల్యం చెల్లిస్తారని పిలుపునిచ్చారు.అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలనిపిలుపునిచ్చారు.ఉన్నత న్యాయస్థానాలు బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వరుసగా ఇస్తున్నందున దీనికి ప్రధానంగా జడ్జీలలో బీసీ ఎస్సీ ఎస్టీలు లేకపోవడమే ప్రధాన కారణం హైకోర్టు సుప్రీంకోర్టు జడ్జీలా నియామకాల్లో ఈ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో బిసి సంఘాల ప్రతినిధులు గుజ్జ కృష్ణ,గుజ్జ సత్యం,నీల వెంకటేష్,అనంతుల రామమూర్తి గౌడ్,అల్లంపల్లి రామకోటి,టీ.రాజకుమార్,రాజు నేత,చెరుకు మణికంత,లింగయ్య యాదవ్,పగిలిన సతీష్,రాందేవ్‌మోడీ, ఆంజనేయులు,రామనర్సింహా గౌడ్ తది పాల్గొన్నారు.



వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD

## పాత మొబైల్స్ సైబర్ నేరాలకు వీధిగా మారతాయి




**హైదరాబాద్, అక్టోబర్08:** పాత ఫోన్లతో నేరానికి అవకాశాలు ఇళ్లలో ఉపయోగించని పాత మొబైల్ ఫోన్లను కొందరు డబ్బులు లేదా ప్లాస్టిక్ సామాన్ల కోసం తీసుకెళ్తారు.కానీ,పోలీసులు హెచ్చరిస్తున్నట్టు,ఇవి నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి సైబర్‌క్రైమ్ కోసం ఉపయోగించబడతాయి. నేరగాళ్లు ఫోన్ల నంబర్లు,మదర్ బోర్డులు,సాఫ్ట్‌వేర్ సేకరించి,మరమ్మతులు చేసి,ఆ ఫోన్ల ద్వారా విచ్చలాడి,నకిలీ లావాదేవీలు చేస్తారు. దందా నిర్వాహకులు పాతఫోన్లను సేకరించిన వ్యక్తులకు కమీషన్ఇస్తూ ఈ వ్యవహారం కొనసాగిస్తారు.తెలంగాణలో పోలీసులు ఆరాటం తాజాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు తనిఖీలు నిర్వహించగా,నలుగురు వ్యక్తులు నాలుగు బైక్‌లపై వచ్చి పారిపోడానికి ప్రయత్నించారు.వీరిలో అక్తర్ ఆలీఖాన్ (బీహార్) పట్టుబడాడు.అతను పాత మొబైల్‌లకు ప్లాస్టిక్ సామాన్లు ఇచ్చి,వాటిని బీహార్‌లోని సైబర్ నేరగాళ్లకు సరఫరా చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు 150 పాత ఫోన్లు,ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నారు.ముఖ్య సూచనలుఊరూరా వస్తున్న ఎటువంటి వ్యక్తికి ఫోన్లను అమ్మకాలు చేయవద్దు.నేరగాళ్లు పాత ఫోన్లను సైబర్ నేరాలకుఉపయోగించవచ్చు.సక్రమ రీతిలో ఫోన్లను పునర్వినియోగ కేంద్రాలకు మాత్రమే ఇచ్చడం మంచిది.

## ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశ్రీ పథకంలో ప్రైవేట్ బీమా పరిణామాలు



**హైదరాబాద్, అక్టోబర్ 07:**ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతీవ్ర స్థాయిలో ప్రభుత్వ చర్యలను విమర్శించారు.ఆమె అభిప్రాయం ప్రకారం,ప్రైవేట్ ఆరోగ్య బీమా ప్రవేశం ద్వారా పేదలకు ఎంతో అవసరమైన ఆరోగ్యశ్రీ పథకం పూర్తివిధంగానిర్వీర్యంఅవుతుంది.షర్మిల ధ్వజమెత్తిన అంశాలు:ప్రభుత్వ నిర్ణయాల వెనుక పేదల హితానికి భిన్నమైన ఉద్దేశం ఉన్నట్లు ఆరోపించారు.నెట్‌వర్క్ ఆసుపత్రులకు 2,700 కోట్లు బకాయిలు పేరుకుపోవడం వలన సేవలు నిలిచిపోవడం, ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజారోగ్యానికి ప్రమాదం.ప్రైవేట్ బీమా ట్రస్ట్ విధానం ఎన్నికల సమయంలో ప్రభుత్వం ప్రతి కుటుంబానికి.25లక్షల బీమాహామీఇచ్చినప్పటికీ, ఇప్పుడు దీన్ని కేవలం 2.5 లక్షల ప్రైవేట్ బీమాతో మాత్రమే పరిమితం చేయడం మోసం అని షర్మిలఅన్నారు.ప్రైవేట్ కంపెనీల లాభాల కోసం ప్రభుత్వ పథకాన్ని బలి చేస్తున్నారా అనే ప్రశ్న.ఆరోగ్యశ్రీ కోసం ఏటా కేటాయించాల్సిన 4,000 కోట్లు ఎందుకు వెనక్కి వేశారో నిర్లక్ష్యం.దేశంలోని 18 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాలు ప్రైవేట్ బీమా ప్రయోజనం లేని కారణంగా తిరిగి ప్రభుత్వ ట్రస్ట్ విధానానికి మారినట్లు గుర్తుచేశారు.షర్మిల డిమాండ్:ప్రైవేట్ బీమా నిర్ణయం వెనక్కి తీసుకోవాలి.ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీ కొనసాగించాలి.ఆసుపత్రులకు ఉన్న2,700 కోట్లు బకాయిలను విడుదల చేసి, వైద్య సేవలు పునరుద్ధరించాలి.

## చెల్లి పై అన్న లైంగిక దాడి ఆ పై గర్భం దాల్చిన బాలిక



**విజయవాడ, అక్టోబర్10:**అన్నమయ్య జిల్లాలో మానవత్వం మసకబారిపోయేలా ఒక హృదయ విదారక సంఘటన చోటుచేసుకుంది.పీలేరు నియోజకవర్గంలోని కేవీపల్లె మండల పరిధిలో నివసించే ఓ మైనర్ బాలికపై ఆమెకు దగ్గర బంధువైన అన్నయ్యే లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తన చెల్లిని కాపాడాల్సి నబాధ్యతమరిచి,కామావేశానికి లోనై అఘాయిత్యం జరిపిన అన్న ప్రవర్తన సమాజాన్ని షాక్‌కు గురి చేసింది. ఈ దారుణం వల్లబాధిత మైనర్ బాలిక గర్భం దాల్చి,తాజాగా ఓశిశువుకు జన్మనిచ్చినట్లు పోలీసులు వెల్లడించారు.వివరాల్లోకి వెళ్తే బాలికతండ్రి గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆమె తల్లిగల్ఫ్ దేశానికిఉద్యోగం కోసం వెళ్లింది.ఇంట్లో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికను ఆమె పెద్దనాన్న కుమారుడు(అంటే అన్నయ్యే అవుతాడు)మాయ మాటలతో లొంగదీసు కున్నాడు.కొన్ని నెలలుగా కొనసాగిన ఈ దారుణ చర్యల ఫలితంగా బాలిక గర్భవతి అయింది. పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యులు బాలిక గర్భవతని గుర్తించారు.ఈ నెల 7వ తేదీన బాలిక ఓ మగబిడ్డకు జన్మనిచ్చింది. బాలికను అడిగినపుడు జరిగిన విషయం బయటపడింది.

## పనివేళలలు అందరికి ఒకే లాగ ఉండాలి



**బాలీవుడ్, అక్టోబర్10:** బాలీవుడ్ప్రముఖ నటిదీపికా పదుకొణే తన సినీ జీవితంలో ఎన్నో ప్రతిభావంతమైన పాత్రలద్వారా ప్రేక్షకులహృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.ఇటీవల, ఆమె ప్రభాస్ నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టులైన"స్పిరిట్ ,కల్కి 2898 ఏడీ 2 నుంచి వైదొలగడం తెలిసిందే.ఈ నిర్ణయంపై మీడియా,సినీ అభిమానులు,పరిశ్రమలోని వర్గాల్లో విభిన్నమైన చర్చలు జరుగుతున్నాయి.దీపికా స్వయంగా ఈ అంశంపై తనదైన పద్ధతిలో స్పందించారు,తనకు ఇబ్బందిగా అనిపించిన ఏ ప్రాజెక్టునూ అంగీకరించనని ఆమె స్పష్టం చేశారు.దీని ద్వారా ఆమె ప్రస్తుత, భవిష్యత్తు ప్రాజెక్టులపై ఉన్న దృక్పథాన్ని స్పష్టంగా తెలియజేశారు.ఇటీవల ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.."భారతీయ చిత్ర పరిశ్రమలో చాలా మంది హీరోలు కొన్ని సంవత్సరాలుగా రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తున్నారు.ఇది ఎవరికీ తెలియని రహస్యం కాదు.ఈ విషయం ఎప్పుడూ పెద్ద వార్త అవ్వలేదువారు సోమవారం నుంచి శుక్రవారం వరకు పనిచేసి, వారాంతాల్లో పూర్తిగా సొంత పనులకు సమయం కేటాయిస్తారు. కానీ, ఈ విషయం ఎప్పుడూ పెద్ద వార్త అవ్వలేదు"అని ఆమె వివరించారు.ప్రభాస్ చిత్రాల గురించి నేరుగా ప్రస్తావించకపోయినా,పని గంటలవిషయంలోనే తాను ఆప్రాజెక్టుల నుంచి తప్పుకున్నట్లు ఆమె మాటలు సూచిస్తున్నాయి.న్యాయం కోసం పోరాడినప్పుడు ఇబ్బందులు ఎదుర్కొన్నారా?" అన్న ప్రశ్నకు ఆమె స్పందిస్తూ,ఇలాంటివి నాకు కొత్తేమీ కాదు. నా పోరాటాలు చాలా వరకు నిశ్శబ్దంగానే సాగుతాయి.గౌరవంగా ఉండాలంటే మౌనంగా పోరాడటం నేర్చుకోవాలి" అని ఆమె పేర్కొన్నారు.సినిమాల నుంచి వైదొలగారంటూ వచ్చిన వార్తలపై రెమ్యునరేషన్ కారణంగానే సినిమాల నుంచి వైదొలగారంటూ వచ్చిన వార్తలపై మాత్రం ఆమె స్పందించలేదు.ప్రస్తుతం దీపికా పదుకొణే తన తదుపరి ప్రాజెక్టులపై దృష్టి సారించారు.షారుక్ ఖాన్,సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న ఓ చిత్రంతో పాటు, స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్,అట్లీ కలయికలో రానున్న పాన్‌ఇండియా సినిమాలోనూ ఆమె నటిస్తున్నారు.ఈ భారీ చిత్రాలతో ఆమె కెరీర్ మరింత ముందుకు సాగడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఎట్టకేళ్ళకు పెళ్లిపీటలెక్కనున్న త్రిష




**బాలీవుడ్, అక్టోబర్08:**జీవితాన్ని ప్రైవేట్‌గా ఉంచుతోంది.అయితే,తాజాగా ఆమె పెళ్లి గురించి టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్ నడుస్తోంది. వార్తల ప్రకారం,చండీగఢ్‌కు చెందిన యువ వ్యాపారవేత్తతో త్రిష వివాహం ఖరారవుతోందని సమాచారం.ఆ యువకుడు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో స్థిరపడి వ్యాపారం నిర్వహిస్తూ,ఇటీవల భారత్‌లో తన బిజినెస్‌ను విస్తరించాడని చెబుతున్నారు.ఇరు కుటుంబాలు ఈ సంబంధానికి అంగీకరించగా, త్రిష కూడా ఓకే చెప్పినట్లు చర్చ.ఇక త్రిష ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న"విశ్వంభర సినిమాలో నటిస్తోంది. అదనంగా, తమిళంలో కరుప్పు అనే చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది.ఈ రెండు ప్రాజెక్టులపై ఆమెకు పెద్ద ఆశలు ఉన్నాయి. గతంలో ఉన్న క్రేజ్‌తగ్గిన నేపథ్యంలో,ఈసినిమాలతో మళ్లీతనకెరీర్‌ను బలంగా నిలబెట్టుకోవాలను కుంటోంది. అలాగే బాలీవుడ్‌లో కూడా త్రిష మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తోందని సమాచారం.ఒకే సినిమాతో తన హిందీ ప్రయాణం ఆగిపోయినా, ఇప్పుడు కొత్త స్క్రిప్టులు వింటోందట.అయితే,త్రిష పెళ్లి గురించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. అభిమానులు మాత్రం ఈసారి పెళ్లి ఖాయమే" అంటూ సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## యశస్వి జైస్వాల్ సెంచరీతో మెరిశాడు



**న్యూఢిల్లీ, అక్టోబర్10:**తొలి రోజు ప్రదర్శన ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న రెండోటెస్టులో,భారత్ పూర్తి ఆధిపత్యంచూపింది. టాస్ గెలిచిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు.ప్రారంభ ఓపెనర్‌కేఎల్ రాహుల్ 58 పరుగుల వద్ద స్పిన్నర్ జోమెల్ వారికన్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు.తదుపరి, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ క్రీజులోకి వచ్చి సాయి సుదర్శన్తో జంటగా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపాడు.జైస్వాల్ సుదర్శన్ భాగస్వామ్యం యశస్వి జైస్వాల్ 162 బంతుల్లో 111 నాటౌట్ చేసి అద్భుత సెంచరీ సాధించాడు. సాయి సుదర్శన్ 71 నాటౌట్‌తో అర్ధశతకం పూర్తి చేసి జట్టు స్కోరును పటిష్టం చేశాడు.రెండో వికెట్ భాగస్వామ్యంగా వీరిద్దరూ162 పరుగులు కలిసి జట్టుకు అజేయ స్థితిని అందించారు.విండీస్ బౌలర్లు వికెట్లుపడగొట్టడానికి ప్రయత్నించినప్పటికీ,ఫలితం రాలేదు.తొలి ఇన్నింగ్స్‌లో భారత్ స్థిరత్వం తొలిరోజు రెండవ సెషన్ ముగిసే సమయానికి భారత్ 1 వికెట్ నష్టానికి 220 పరుగులు చేసి, పటిష్ట స్థితిలో నిలిచింది.ఈ భాగస్వామ్యంతో భారత్ భారీ ఇన్నింగ్స్ స్కోరు సాధించడానికి బలమైన పునాది వేసుకుంది.

## ఓటమి పై టీమిండియా కెప్టెన్ ఏమన్నారంటే?




**వైజాగ్, అక్టోబర్10:**మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా నిరంతర విజయాలు సాధించగా, వైజాగ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో వారికి తొలి పరాజయం ఎదురైంది.సౌతాఫ్రికా జట్టు 3 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది.ఈ మ్యాచ్‌లో టీమిండియా టాపార్డర్ భాగస్వామ్యాలు విఫలమైపోవడం కీలక కారణంగా నిలిచింది.భారత్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తమ జట్టు టాప్ ఆర్డర్‌లో బలమైన స్టార్టింగ్ ఇవ్వలేదని గుర్తుచేశారు. ఈ కారణంగా బౌలర్లు సౌకర్యంగా ఫలితాన్ని పొందినట్లయింది అని ఆమె వివరించారు. తమ కంటే సఫారీ బ్యాటర్లు మెరుగ్గా బ్యాటింగ్ చేశారని, ఈ విజయానికి వారు అర్హులని పేర్కొంది.జట్టుగా తాము చాలా మెరుగవ్వాల్సి ఉందని, ముఖ్యంగా బ్యాటింగ్‌పై ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉందని హర్మన్‌ప్రీత్ అభిప్రాయపడింది.ఇది చాలా టఫ్ మ్యాచ్.ఇరు జట్లు అద్భుతంగా ఆడాయి.మా బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలినా 250 పరుగులు చేయగలిగాం.ఆమె ఆడిన విధానానికి మేం ఫిదా కానీ సఫారీ బ్యాటర్లలో క్లో, డిక్లెర్క్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. ఇది బ్యాటింగ్ కు అనుకూలమైన పిచ్ అని వారు చూపించారు. మా కంటే వారు మెరుగ్గా బ్యాటింగ్ చేశారు.ఈ విజయానికి పూర్తి అర్హులు.రిచా ఘోష్ ఎప్పుడూ ఇలాంటి ప్రదర్శనలే ఇస్తోంది.ఆమె మ్యాచ్‌ను ములుపు తిప్పగల వ్యక్తి.ఈ రోజు ఆమె ఆడిన విధానానికి మేం ఫిదా అయ్యాం.భారీ షాట్స్ ఆడటం ఆమె నైజం.అలవోకగా సిక్సర్లు బాదుతుంది. మా ఇన్నింగ్స్‌లో ఆమె బ్యాటింగ్ అద్భుతం.అమోఘం.ఈ టోర్నీ ఆసాంతం ఆమె ఇదే జోరు కొనసాగించాలని ఆశిస్తున్నా.టాప్ ఆర్డర్‌గా మేం బాధ్యత తీసుకోలేదు.వరుసగా వికెట్లు కోల్పోయాం వరుసగా వికెట్లు కోల్పోయాం. మేం మా బ్యాటింగ్ తీరును మార్చుకోవాలి. మిడిల్ ఓవర్లలో వరుసగా వికెట్లు కోల్పోతున్నాం. ఈ వైఫల్యాల నుంచి మేం చాలా నేర్చుకోవాల్సి ఉంది. ఎందుకంటే గత మూడు మ్యాచ్‌ల్లో మేం చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేశాం. జట్టుగా కూర్చొని ఈ సమస్యను పరిష్కరించుకోవాలి.భారీ లక్ష్యాలను నమోదు చేయడానికి కావాల్సిన విషయాలు గురించి చర్చించాలి.ఇది సుదీర్ఘమైన టోర్నీ.ఈ రోజు ఓడినా.చాలా సానుకూలతలు ఉన్నాయి.మాకు ముందు ముందు బిగ్ గేమ్స్ ఉన్నాయి.ముఖ్యమైన విషయం ఏంటంటే సానుకూల దృక్పథంతో సరైన పనులు చేస్తూ ఆటను మెరుగుపర్చుకుంటూ ముందుకు సాగాలి అని హర్మన్‌ప్రీత్ కౌర్ చెప్పుకొచ్చింది.

## 500 కోట్ల క్లబ్‌లోకి చేరిన కాంతార చాప్టర్ 1

**టాలీవుడ్, అక్టోబర్08:**కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందించిన"కాంతార: చాప్టర్ 1 చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది.2022లో వచ్చిన"కాంతార్త సినిమాకు ప్రీక్వెల్‌గా విడుదలైన ఈ చిత్రం,అంచనాలను మించి వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తాజాగా ఈ సినిమా ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది.విడుదలైన కేవలం 9 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.509 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిందని చిత్రబృందం అధికారికంగావెల్లడించింది.బాక్సాఫీస్ వద్ద అద్భుత విజయం దసరా పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం,అంచనాలకు మించి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. సినిమా విజయాన్ని పురస్కరించుకుని, చిత్ర యూనిట్ ఈ భారీ వసూళ్ల వివరాలతో కూడిన ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. "కాంతార్త మొదటి భాగానికి ముందు జరిగిన కథాంశంతో తెరకెక్కిన ఈ ప్రీక్వెల్, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.కలెక్షన్లపై విశ్లేషణ మరోవైపు, ఈ వారాంతంలో బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల సందడి ఏమీ లేదు.దీంతో కాంతార:చాప్టర్1 చిత్రానికిథియేటర్లలోఅడ్డేలేకుండాపోయింది.ఈ నేపథ్యంలో సినిమా కలెక్షన్లు మరింత పెరిగి, రానున్న రోజుల్లో ఇంకెన్నో కొత్త రికార్డులను సృష్టించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నారు.




## వాయిదా పడ్డ ది ప్యారడైజ్ సినిమా?




**టాలీవుడ్, అక్టోబర్10:**టాలీవుడ్ నేచరల్ స్టార్ నాని హీరోగా రూపొందుతున్న తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ప్యారడైజ్ ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది.ఈ సినిమాకు యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నాడు.దసరా వంటి భారీ విజయాన్ని అందుకున్ననాని ఈసారిమరింత విభిన్నమైనపాత్రలో కనిపించబోతున్నాడు. మొదటిపోస్టర్,గ్లింప్స్ రిలీజ్ కాగానే ప్రేక్షకుల్లో మంచి హైప్ ఏర్పడింది.కానీ ఇప్పుడు ఈచిత్రానికి సంబంధించిన విడుదల తేదీపై మరోసారి గందరగోళం నెలకొంది.ఈ చిత్రాన్ని 2026,మార్చి 26న విడుదల చేస్తామని మేకర్స్ పూజా కార్యక్రమాల రోజునే ప్రకటించారు. అయితే సోషల్ మీడియాలో వినిపిస్తున్న వార్తల ప్రకారం వచ్చే ఏడాది మార్చి 26న ది ప్యారడైజ్ రిలీజ్ ఉండకపోవచ్చని అంటున్నారు.ప్రేక్షకుల ఇంట్రస్ మొత్తందాని మీదేఎందుకంటమార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు కానుకగా చరణ్, సానా బుచ్చిబాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న పెద్ది చిత్రం రిలీజ్ కాబోతుంది.గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన రామ్‌చరణ్ సినిమా రిలీజ్ అంటే ప్రేక్షకుల ఇంట్రస్ట్ మొత్తం దానిమీదే ఉంటుంది.ఈ నేపథ్యంలోనే ది ప్యారడైజ్ చిత్రాన్ని కాస్త వెనక్కి జరిపితే బెటరేమో అని మేకర్స్ అనుకుంటున్నారట.నాని కెరీర్లోనే హయ్యస్ట్ బడ్జెట్ ఇటీవల రామ్‌చరణ్ వరుస ఫ్లాపుల్లో ఉండటంతో పెద్దిపై భారీ అంచనాలున్నాయి.మరోవైపు"ది ప్యారడైజ్ కూడా నాని కెరీర్లోనే హయ్యస్ట్ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది.ఈ నేపథ్యంలోనే రెండు భారీ బడ్జెట్ చిత్రాలు ఒకరోజు తేడాలో రిలీజైతే బాక్సాఫీస్ వద్ద క్లాష్ వచ్చి కలెక్షన్లపై ప్రభావం పడొచ్చని ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఈ పరిస్థితుల్లో ది ప్యారడైజ్‌ని కొన్ని వారాలు వెనక్కి జరపడం నిర్మాతలకు లాభదాయకమని పరిశ్రమ వర్గాలు అభిపాయపడుతున్నాయి.నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్నఈమూవీప్యూర్ యాక్షన్‌బ్యాక్‌డ్రాప్‌లోతెరకెక్కుతోంది. నాని కెరీర్‌లో ఇప్పటి వరకు లేని కొత్త లుక్‌లో కనిపించబోతున్నాడు.రూరల్ సెట్టింగ్,ఎమోషనల్ స్టోరీలైన్, పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణలు.షూటింగ్ దాదాపు పూర్తికాగా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి.ఈ మూవీలో డైలాగ్ కింగ్ మోహన్‌బాబు విలన్‌గా నటిస్తున్నారు.

## గర్ల్‌ఫ్రెండ్‌తో కెమెరాకు చిక్కిన హార్దిక్ పాండ్యా.. వీడియో వైరల్

**న్యూఢిల్లీ, అక్టోబర్08:**టీమ్ ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మళ్లీ వార్తల్లోకి వచ్చారు. భార్య నటాషా స్టాంకోవిక్ తో విడాకుల తర్వాత హార్దిక్ వ్యక్తిగత జీవితం మీడియాలో పెద్ద చర్చగా మారింది.ఇప్పుడు మరోసారి ఆయన పేరు వినిపిస్తోంది. మోడల్, నటి మహియెకా శర్మతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే.ఈ ఇద్దరి మధ్య ప్రేమ చిగురించిందా? అనే ప్రశ్నతో సోషల్ మీడియాలో చర్చలు మోతెక్కుతున్నాయి.ఇప్పుడు పాండ్యా మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాడు. రూమర్డ్ గర్ల్‌ఫ్రెండ్ మహియెకాతో పాండ్యా చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నాడు. తాజాగా వీరిద్దరూ ముంబై ఎయిర్‌పోర్ట్‌లో కెమెరాకు చిక్కారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.ఇక విడాకుల అనంతరం మహియెకాతో హార్దిక్ పాండ్యా కనిపించడం ఇదే తొలిసారి.దీంతో డేటింగ్ వార్తలు నిజమే అంటూ నెటిజన్లు చెప్పుకుంటున్నారు.నటాషాతో విడాకులు ప్రకటించిన అనంతరం పాండ్య బ్రిటీష్ సింగర్ జాస్మిన్ వాలియా తో కొన్నిరోజులు డేటింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇది కూడా కొన్నిరోజులకే బ్రేకప్ అవ్వగా.తాజాగా మహియెకా శర్మతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరలవుతున్నాయి. మొదటగా ఈ పుకార్లు రెడిట్ అనే సోషల్ మీడియా ద్వారా ప్రారంభం అయ్యాయి.మరోవైపు ఈ వార్తలకు మరింత బలం ఇందులో ఒక పోస్ట్‌లో మహియెకా షేర్ చేసిన ఒక సెల్ఫీ బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక వ్యక్తి బ్లర్‌గా కనిపించాడు. అయితే అతడు హార్దిక్ పాండ్యానే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.అంతేగాకుండా మహియెకా పోస్టలలో



ఎక్కడో హార్దిక్ జెర్సీ నంబర్ 33 కనిపించడాన్ని కూడా ఒక యూజర్ గుర్తించారు.మరోవైపు ఈవార్తలకు మరింతబలం చేకూరుస్తూ.హార్దిక్, మహియెకా ఇద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు ఫాలో అవుతున్నారని అభిమానులు గమనించారు.కొన్ని ఫోటోలలో ఇద్దరూ ఒకే రకమైన బాత్‌రోబ్ ధరించినట్లు కూడా గుర్తించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను కూడా నెటిజన్లు సోషల్ మీడియాలో బయటపెట్టారు.ఆసియా కప్ కోసం హార్దిక్ దుబాయ్‌లో ఉన్న సమయంలో మహియెకా కూడా అక్కడికి వెళ్లినట్లు వార్తలు రావడంతో ఈ పుకార్లు మరింత పెరిగాయి.ఇప్పుడు తొలిసారి ఇద్దరూ జంటగా కనిపించడం ఆ రూమర్స్‌కు బలం చేకూర్చింది.

## గుండె పోటుతో పంజాబీ నటుడు మృతి



పంజాబ్ సినీ,క్రీడా రంగాలకు చెందిన ప్రముఖ బాడీబిల్డర్, నటుడు వరీందర్ సింగ్ ఘుమాన్ ఆకస్మిక గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన వయసు 42 సంవత్సరాలు. ఘుమాన్ మరణ వార్తతో పంజాబ్ అంతా దిగ్భ్రాంతికి గురైంది.మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎంపీ సుఖ్జిందర్ సింగ్ రంధావా ఈవిషాద వార్తను తన శ్రీ(ట్విట్టర్)ఖాతా ద్వారావెల్లడించి సంతాపం వ్యక్తం చేశారు.ఘుమాన్ కుటుంబ సభ్యులు కూడా ఆయన మృతిని ధృవీకరించారు.ఆయన మేనేజర్ యద్వీందర్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, గత కొన్ని రోజులుగా భుజం నొప్పితో బాధపడుతూ అమృత్‌సర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు ఆయనకు గుండెపోటు వచ్చింది. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు.సినీ ప్రయాణం విజయాలువరీందర్ సింగ్ ఘుమాన్ కేవలం బాడీబిల్డింగ్ వరకే పరిమితం కాలేదు. ఆయన బాలీవుడ్ చిత్రాల్లోనూ తన ముద్ర వేశారు. 2023లో విడుదలైన టైగర్ 3 చిత్రంలో సల్మాన్ ఖాన్‌తో కలిసి నటించారు.2014లో వచ్చిన"రోర్: టైగర్స్ ఆఫ్ సుందర్‌బన్స్,2019లో మర్జావాన్ సినిమాల్లో కూడా పాత్రలు పోషించారు.పంజాబీ సినిమాలో కబడ్డీ వన్స్ ఎగైన్ (2012) ద్వారా సినీ రంగంలో అడుగు పెట్టారు.6 అడుగులు 2 అంగుళాల ఎత్తుతో, ఘుమాన్ 2009లో మిస్టర్ ఇండియా టైటిల్‌ను గెలుచుకున్నారు. మిస్టర్ ఆసియా పోటీలో రెండో స్థానంలో నిలిచారు.ఆయనశాఖాహార బాడీబిల్డర్"గా పేరు గడించి, ఫిట్‌నెస్ ప్రపంచంలో కొత్త ప్రమాణాలు సృష్టించారు.జీవిత విధానం ప్రజాదరణ గురుదాస్‌పూర్‌కి చెందిన ఘుమాన్ ప్రస్తుతం జలంధర్ లో నివసిస్తూ, స్వంత జిమ్ నిర్వహిస్తున్నారు.ఆయన సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు వ్యాయామ వీడియోలను పంచుతూ యువతకు ఫిట్‌నెస్ ప్రేరణగా నిలిచారు. ఇటీవలే ఆయన 2027 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన వ్యక్తం చేశారు.సంతాప సందేశాలుకేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు ఆయనను పంజాబ్ గర్వం" అని అభివర్ణిస్తూ,వరీందర్ ఘుమాన్ మరణం దేశానికి పూడ్చలేని నష్టం" అన్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్గత్ సింగ్ మాట్లాడుతూ,ఘుమాన్ క్రమశిక్షణకు నిదర్శనం. ఆయన శాఖాహార జీవనశైలితో యువతకు ఆదర్శం"అన్నారు.శిరోమణి అకాలీదళ్ చీఫ్ సుఖ్‌బీర్ సింగ్ బాదల్ పేర్కొంటూ,"వరీందర్ అకాల మరణం పంజాబ్ యువతకు పెద్ద దెబ్బ.ఆయన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అన్నారు.

## ఓటీటీ, టీవీ ల్లోకి కిష్కింధపురి.. రిలీజ్ డేట్ ఫిక్స్

**టాలీవుడ్, అక్టోబర్10:**యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ కిష్కింధపురితో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాలో అతనికి జోడీగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ నటించింది.కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం హారర్‌థ్రిల్లర్ శైలిలో రూపొందించబడింది. చిత్రం ప్రేక్షకుల మధ్య సరికొత్త అనుభూతిని కలిగించే విధంగా నిర్మాణం,కథా రచన, విజువల్స్,సస్పెన్స్ ఎలిమెంట్స్ అన్ని చక్కగా అమర్చబడ్డాయి.హారర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం మిరాయ్‌కి పోటీగా సెప్టెంబర్ 12న వచ్చి సూపర్ హిట్‌ను అందుకుంది.ఇప్పుడు ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది.ప్రముఖ ఓటీటీ వేదిక జీ5 లో ఈ సినిమా అక్టోబర్ 17 నుంచి తెలుగులో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మరోవైపు దీపావళి కానుకగా అక్టోబర్ 19న ఈ చిత్రం టెలివిజన్ జీ తెలుగులో సాయంత్రం 6 గంటలకు ప్రసారం కాబోతున్నట్లు నిర్వహాకులు వెల్లడించారు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రాఘవ్ (బెల్లంకొండ సాయి శ్రీనివాస్), మైథిలి (అనుపమ) ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌస్ టూర్స్ నిర్వహిస్తుంటారు.అలా 11 మందితో కలిసి పాడుబడిన సువర్ణమాయ రేడియో స్టేషన్‌కి వెళ్తారు.అక్కడ వేదవతి అనే



ఆత్మ వాయిస్ వినిపిస్తుంది.లోపలికొచ్చిన వారందరినీ వదిలిపెట్టనని హెచ్చరిస్తుంది.ఆ తర్వాత ఏం జరిగింది? అసలు వేదవతి ఎవరు? ఎందుకు ఆత్మగా మారింది? సువర్ణమాయ నుంచి బయటపడటానికి రాఘవ్ ఎలాంటి ప్రయత్నాలు చేశాడనేది మిగతా కథ.